# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 106 మంగళవారం 20-01-2026 పేజీలు : 4 వెల : 2/-

Website:- https://www.crimecounter.in/



క్రైం కౌంటర్ News

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు

- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## త్వరలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సూర్యాపేట జిల్లా పర్యటన సందర్భంగా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేయాలి.



జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, జనవరి 19 ( జిల్లా బ్యూరో)

త్వరలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముగ్ధమ్ నగర్ లో 126 కోట్ల రూపాయలతో 100 ఎకరాలలో నిర్మించనున్న అగ్రికల్చర్ కాలేజికీ, కోదాడలో నవోదయ స్కూల్ కు శంకుస్థాపన సందర్భంగా, మట్టపల్లి దేవాలయం సందర్శన సందర్భంగా జిల్లా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.

సోమవారం కలెక్టరేట్ వీసీ హాల్ నందు ఎస్పీ కె నర్సింహా తో కలిసి గవర్నర్ పర్యటన ఏర్పాట్ల పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో గవర్నర్ పర్యటన జిల్లాలో ఉన్నందున అధికారులు తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని అలాగే హెలిపాడ్, త్రాగునీరు శానిటేషన్, దేవాలయం అలంకరణ, ప్రోటోకాల్ విధులు, స్టాల్స్ ఏర్పాటు, ఆహ్వాన పత్రికలు, సౌండ్ సిస్టం, అధికారులకు సిబ్బందికి పాసులు, శిలాఫలకాలు మొదలగు అన్ని ఏర్పాట్లు చేయాలని ఎటువంటి లోటుపాట్లు లేకుండా అధికారులందరూ సమిష్టి కృషితో పనిచేసి గవర్నర్ పర్యటన విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా ఎస్పీ కె నరసింహ మాట్లాడుతూ గవర్నర్ పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు, వెహికల్ పాసులు, తమ శాఖకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయబడతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు, డిపిఓ యాదగిరి, ఇన్చార్జ్ డిఆర్డిఏ పిడి శిరీష, జిల్లా వైద్యాధికారి పి. వెంకటరమణ, కోదాడ, హుజూర్నగర్ మున్సిపల్ కమిషనర్లు, మట్టపల్లి దేవస్థానం అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, ఈవో జ్యోతి జిల్లా అధికారులు, వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ ద్వారా కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, హుజూర్నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు, తాసిల్దారులు కవిత,మంగా, ఆర్ అండ్ బి డిఇ సీతారామయ్య తదితరులు హాజరయ్యారు.

జారీ చేసిన వారు, జిల్లా పౌర సంబంధాల అధికారి, సూర్యాపేట.

## నూతన సర్పంచులకు శిక్షణ తరగతులు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు జనవరి 19 నియోజకవర్గ ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజక వర్గ చిలుకూరు మండల కేంద్రంలోని నూతనంగా ఏర్పడిన సర్పంచులకు శిక్షణ తరగతులు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కె ఆర్ ఆర్ కాలేజీలో ప్రారంభించారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎన్నో ఆశలతో సర్పంచులను ఎన్నుకున్నారు అని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల సమస్యలు పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని పద్మావతి రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా గెలిచినటువంటి చిలుకూరు మండల సర్పంచులు పాల్గొన్నారు.

## నిజం చెపుతాం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు దంపతులు



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, జనవరి 19 ( జిల్లా బ్యూరో)

నిజం చెపుతాం దిన పత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం కోదాడ పట్టణంలో మాజీ సర్పంచ్ యెర్నేని కుసుమ వెంకటరత్నం దంపతులు వారి నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజం చెపుతాం పత్రిక ముందుచూపుతో సమాజానికి ఉపయోగపడే కథనాలను అందించాలని కోరారు. పత్రికా రంగంలో ప్రింటింగ్, విభాగంలో సమాచారాన్ని ప్రజలకు సులభంగా చేరవేస్తున్న నిజం చెపుతాం పత్రిక సంచలనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్తాఫ్ హుస్సేన్ ,చామర్తి బ్రహ్మం, పబ్బా గీతాదేవి, రావెళ్ళ కృష్ణ, మైలాది శెట్టి భాస్కర్,బండమీది మురళి,వంకాయల స్వాతి,యెర్నేని నిర్మల. పత్రికా విలేకరులు కోదాడ ఇంచార్జ్ శివ( నిజం చెపుతాం ), వెలిశాల శ్రీను( ప్రజా దర్బార్), తునగర సైదులు( తెలంగాణ పత్రిక), జూలూరి బసవయ్య ( అక్షిత ), బండి శ్రీను( ప్రజా క్రాంతి), బంక వెంకటరత్నం( ప్రజా దీవెన) తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు ఇన్‌చార్జ్‌లను ప్రకటించిన కాంగ్రెస్..



తెలంగాణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఆయా పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో పార్టీని విజయపథంలో నడిపించేందుకు సీనియర్ మంత్రులకు కీలక బాధ్యతలు అప్పగించారు. ఈ నియామకాల్లో భాగంగా నిజామాబాద్ బాధ్యతలను ఉత్తమ్‌కుమార్ రెడ్డికి, మల్కాజ్‌గిరిని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి, చేవెళ్లను శ్రీధర్‌బాబుకు కేటాయించారు. అలాగే ఆదిలాబాద్ ఇన్-ఛార్జ్‌గా సుదర్శన్ రెడ్డి, కరీంనగర్‌కు తుమ్మల నాగేశ్వరరావు, వరంగల్‌కు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం బాధ్యతలను కొండా సురేఖకు అప్పగించారు. అభ్యర్థుల ఎంపిక నుంచి క్షేత్రస్థాయి ప్రచారం వరకు ఈ మంత్రులే పర్యవేక్షించనున్నారు. పట్టణ ప్రాంతాల్లో పట్టు సాధించడమే లక్ష్యంగా ఈ భారీ కసరత్తు జరుగుతోంది. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగడానికి సమయం ఆసన్నమైంది. మేడారం వేదికగా జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయంతో పాలనా యంత్రాంగం ఒక్కసారిగా పరుగులు తీస్తోంది. మరో మూడు రోజుల్లోనే రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు సంకేతాలు వెలువడటంతో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి.

### మున్సిపల్ సమరానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కీలక భేటీలో ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిశ్చయించింది. కేవలం ఎన్నికల నిర్వహణే కాకుండా, జిల్లాల పునర్విభజన వంటి కీలక పాలనాపరమైన మార్పులకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు సంబంధించి రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తవ్వడం వల్ల.. ఈ దఫా ఎన్నికలు మరింత పోటీతో కూడి ఉండే అవకాశం ఉంది. పట్టణ ఓటర్లను ఆకర్షించడం ద్వారా తమ బలాన్ని నిరూపించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. అయితే దీనిలో భాగంగానే.. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా పార్టీకి పట్టు చిక్కేలా ముఖ్యమంత్రి ప్రత్యేక వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. సీనియర్ మంత్రులకు ఆయా నియోజకవర్గాల ఇన్-ఛార్జ్ బాధ్యతలను అప్పగించారు. వీరు అభ్యర్థుల ఎంపిక నుంచి క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌ను ఏకం చేయడం వరకు అన్ని బాధ్యతలను పర్యవేక్షిస్తారు. నియమించిన వారిలో ముఖ్యంగా.. నిజామాబాద్‌కు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మల్కాజ్‌గిరికి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చేవెళ్లకు శ్రీధర్‌బాబు, ఆదిలాబాద్‌కు సుదర్శన్ రెడ్డి, కరీంనగర్‌కు తుమ్మల నాగేశ్వరరావు, వరంగల్‌కు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మంకు కొండా సురేఖ మంత్రులు ఉన్నారు. ఈ నియామకాల ద్వారా స్థానిక నాయకత్వంలో ఉన్న అసంతృప్తిని తొలగించి.. ఐక్యంగా ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది.

### అభ్యర్థుల వేటలో ఆశావహులు..

నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుండటంతో.. టికెట్ల కోసం ఆశావహులు మంత్రులు, ఎమ్మెల్యేల చుట్టూ ప్రదక్షిణలు మొదలుపెట్టారు. ముఖ్యంగా అధికార పార్టీలో పోటీ అధికంగా ఉంది. గత పదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్న కార్యకర్తలు, ఇప్పుడు అధికారంలో ఉండటంతో మున్సిపల్ పీఠాలను కైవసం చేసుకోవాలని ఆరాటపడుతున్నారు. అటు ప్రతిపక్షాలు కూడా పట్టణ ప్రాంతాల్లో తమ పట్టు కోల్పోకుండా గట్టి పోటీ ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ముఖ్యంగా పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు ఈ ఎన్నికల్లో ప్రధాన అజెండాగా మారనున్నాయి. మరోవైపు.. పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడంపై అధికారులు దృష్టి సారించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తే కొత్త పథకాలకు అవకాశం ఉండదు కాబట్టి.. సాధ్యమైనంత త్వరగా అభివృద్ధి పనుల శంకుస్థాపనలను పూర్తి చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

## మా పాఠశాలలో ఒక కొత్త ప్రయోగం



క్రైమ్ కౌంటర్ న్యూస్ ఆచార్యుల గూడం జనవరి 19 చిలుకూరు మండల ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్

సూర్యాపేట జిల్లా , చిలుకూరు మండలం ,ఆచార్యుల గూడెం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి సబ్బు తయారీపై ప్రాయోగికంగా ప్రయత్నం చేయడం జరిగింది.

ప్రయోగాలతో విద్యార్థులలో సృజాత్మకత

పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రయోగాలు చేస్తూ నేర్చుకోవడం అనే విధానంతో పిల్లలు ఎంతో ఆసక్తిగా పాల్గొన్నారు.

ఈ ప్రయత్నం వల్ల పిల్లల్లో

- శాస్త్రీయ ఆలోచన
- స్వయం ఉపాధి అవగాహన
- పరిశుభ్రతపై జాగ్రత్త

మేధ శక్తి పెంపు, సృజాత్మకత పెరుగుతాయని ఉపాధ్యాయల బృందం తెలిపారు.

గ్రామ ప్రజల సహకారంతో

గ్రామ ప్రజల సహకారంతో ఇటువంటి కార్యక్రమాలను ఇంకా ముందుకు తీసుకెళ్లాలని భావిస్తు ఇప్పుడు పాఠశాలలోని పిల్లలు దాదాపు సగం మందికి పైగా పిల్లలు సబ్బు తయారు చేయగలిగారు అని ఆచార్యుల గూడెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల బృందం తెలిపారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, పాఠశాల బృందం పాల్గొన్నారు.



## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు



మాజీ ఎమ్మెల్యే దొడ్డ నరసయ్య 27 వర్ధంతి కి ఘన నివాళులు

క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 19 లిచిలుకూరు మండల ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్

సూర్యాపేట జిల్లా ,చిలుకూరు మండలం ,చిలుకూరు గ్రామానికి చెందిన దొడ్డ నరసయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ దొడ్డ నరసయ్య గారి 27వ వర్ధంతిని చిలుకూరు మండల కేంద్రంలోని డివన్ భవన్ సిపిఐ కార్యాలయంలో సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా దొడ్డ నరసయ్య గారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు.

### నాడు నిజామ్ నవాబుకు వ్యతిరేకంగా

అనంతరం నాయకులు మాట్లాడుతూ నాడు నిజాం నవాబుకు వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం ,వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డ నరసయ్య దలకమాండర్ గా బాధ్యతలు నిర్వహించారని 1941 లో రావినారాయన రెడ్డి అధ్యక్షత న చిలుకూర్ లో జరిగిన ఆంధ్ర మహాసభ కార్యక్రమములో వాలంటీర్ గ పనిచేసిన దొడ్డ నరసయ్య సామ్యవాద సిద్ధాంతానికి ప్రభావితుడై 1942 సవత్సరములో పార్టీ సభ్యత్వం పొంది నిజాం వ్యతిరేక ఉద్యమం,తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని భూస్వాముల గుండాలు కౌలు పేరుతో చేస్తున్న దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన మహా ఉద్యమకారుడు దొడ్డ నరసయ్య అని కొనియాడారు.

### చట్ట సబల్లో ప్రాదినిత్యం

ఈ మహా ఉద్యమములో పాల్గొని జైల్ జీవితాన్ని గడిపిన సందర్భాలు అనేకం.

1957 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో హుజుర్నగర్ ఎమ్మెల్యే గా చిలుకూరు గ్రామం నుండి చట్ట సభల్లో ఎమ్మెల్యే గా ప్రాతినిధ్యం వహించి చరిత్ర సృష్టించిన వ్యక్తి దొడ్డ నరసయ్య...

ఎమ్మెల్యే గా తనకు వచ్చిన జీతాన్ని పార్టీ కి ఇచ్చి పార్టీ ఇచ్చిన 250 రూపాయల ను తీసుకుని పార్టీ మీద ఉన్న గౌరవాన్ని మరింత పెంచిన మహా నాయకుడు.

2లో

## కోదాడ అభివృద్ధి పిడుగు, ప్రత్యర్థులకు పగుళ్లు.



- 472 కోట్ల పనులు కాంగ్రెస్ పాలనకు గట్టి ముద్ర.
- ఏళ్లుగా కోదాడను దోచుకున్నారే తప్ప అభివృద్ధి చేయలేదు.
- అధికారంలో ఉన్నప్పుడు నోరు మూసుకుని, ఇప్పుడు అరుపులే అరుపులు.
- ఏళ్లుగా కోదాడను దోచుకున్నారే తప్ప అభివృద్ధి చేయలేదు.
- ఎడవల్లి బాల్ రెడ్డి.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, జనవరి 19 ( జిల్లా బ్యూరో)

కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో జరుగుతున్న వేగవంతమైన అభివృద్ధి ప్రత్యర్థి పార్టీలకు రాజకీయ గుబులు పుట్టిస్తోంది. ఏళ్ల తరబడి కోదాడను నిర్లక్ష్యం చేసిన వారు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన కోదాడ పట్టణానికి రూ.472 కోట్ల అభివృద్ధి పనులను చూసి అబద్ధాల రాజకీయాలకు దిగుతున్నారని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి బాల్రెడ్డి ఘాటుగా విరుచుకుపడ్డారు.

“చేసింది శూన్యం.. చెప్పేది ఎక్కువ.. ప్రజలకు మోసం చేసిన చరిత్రే ప్రత్యర్థుల గుర్తింపు. కానీ కాంగ్రెస్ పాలనలో మాటలకు కాదు  పనులకు స్థానం ఉంటుందని అని ఆయన స్పష్టం చేశారు. సోమవారం కోదాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**258 కోట్ల డ్రైనేజీతో పట్టణానికి శాశ్వత విముక్తి**

పట్టణ ప్రజలను దశాబ్దాలుగా వేధిస్తున్న పారిశుధ్య సమస్యలకు తెరదించేందుకు జీవో నంబర్ 23 (17-03-2025) ప్రకారం రూ.258 కోట్లతో అండర్గ్రౌండ్ డ్రైనేజీ పనులకు టెండర్లు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ పనులు పూర్తయితే కోదాడ ముఖచిత్రం పూర్తిగా మారిపోతుందన్నారు.

“నిర్మాణాలు గాలిలో కాదు.. నేల మీదే“

కోర్టు భవనం 60 శాతం, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి 50 శాతం పూర్తయ్యాయని, బాలాజీ నగర్ఉ శ్రీరంగాపురం సెంటర్ల అభివృద్ధి కూడా 50 శాతం దాటిందన్నారు. మున్సిపాలిటీ భవనం నిర్మాణానికి టెండర్లు పూర్తయ్యాయని, రాబోయే నెలల్లోనే పనులన్నీ పూర్తి చేసి చూపిస్తామని సవాల్ విసిరారు.

**అన్ని వర్గాలకూ సమాన న్యాయం**

ముస్లిం సోదరుల కోసం ఈద్గా, షాదీఖానా నిర్మాణాలు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. కేఆర్ కళాశాల ప్రాంగణంలో నవోదయ పాఠశాల భూమిపూజ త్వరలోనే జరగనుందని చెప్పారు. అభివృద్ధి అంటే కొద్ది మందికే కాదు ఉ ప్రతి వర్గానికీ మేలు చేయడమేనన్నారు.

**డబ్బు రాజకీయాలకు చెక్**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతిలోనే జరుగుతుందని, కార్యకర్తల త్యాగంఉపనితీరే ప్రమాణమని స్పష్టం చేశారు. డబ్బు, దౌర్జన్య రాజకీయాలకు కాంగ్రెస్లో స్థానం లేదన్నారు. ప్రజలే తుది న్యాయస్థానం

అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రత్యర్థులు చేస్తున్న దుష్ప్రచారాలకు కోదాడ ప్రజలే తుది తీర్పు ఇస్తారని ఎడవల్లి బాల్రెడ్డి హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో ఎవరు పనిచేశారు, ఎవరు మాటలకే పరిమితమయ్యారో ప్రజలు తేల్చి చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో చందా నిర్మల, షేక్ ముస్తఫా, లిక్కి మోహన్రావు యాదవ్, కంబాల ప్రసాద్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పిడతల శ్రీను, కుదుముల లక్ష్మీనారాయణ, రవి నాయక్, కుదుముల రాంబాబు, మేకపోతుల సత్యనారాయణ గౌడ్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం ఇండ్లలో అనర్హులను పట్టేశారు..




తెలంగాణలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపుల్లో జరిగిన అక్రమాలను వెలికితీసేందుకు ప్రభుత్వం వినూత్న సర్వే చేపట్టింది. ఇళ్లలో లబ్ధిదారులు ఉంటున్నారో లేదో తెలుసుకోవడానికి గత నాలుగు నెలల కరెంట్ బిల్లులను అధికారులు విశ్లేషిస్తున్నారు. 50 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వినియోగం ఉన్న ఇళ్లలో ఎవరూ నివసించడం లేదని గుర్తించారు. అలాగే.. నిబంధనలకు విరుద్ధంగా కార్లు, ట్రాక్టర్లు ఉన్న వందలాది మందికి ఇళ్లు దక్కినట్లు సర్వేలో తేలింది. అనర్హుల నుంచి ఈ ఇళ్లను స్వాధీనం చేసుకుని, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిజమైన పేదలకు కేటాయించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. త్వరలో జిల్లాల్లోనూ ఈ తనిఖీలు నిర్వహించనున్నారు. తెలంగాణలో గత ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపుల్లో జరిగిన అక్రమాలను వెలికితీసేందుకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా వ్యూహంతో ముందుకు వెళ్తోంది. అర్హులైన పేదలకు కాకుండా.. ఆర్థికంగా స్థితిమంతులైన వారికి ఇళ్లు దక్కాయన్న ఫిర్యాదులపై గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అధికారులు నిర్వహించిన సర్వేలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి.

సర్వే అధికారులు వస్తున్నారన్న సమాచారంతో.. ఇళ్లలో నివసించని లబ్ధిదారులు సైతం తనిఖీ సమయంలో హాజరవుతున్నారు. ఈ సవాలును అధిగమించేందుకు అధికారులు ఒక కొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. అదే ‘కరెంట్ బిల్లుల తనిఖీ’. విద్యుత్ శాఖ నుంచి గత నాలుగు నెలల బిల్లులను సేకరించి పరిశీలిస్తున్నారు. పైలట్ ప్రాజెక్టుగా రాంపల్లిలోని 2,200 ఇళ్లను తనిఖీ చేయగా.. మెజారిటీ ఇళ్లలో నెలకు 50 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వినియోగం జరిగినట్లు తేలింది. సాధారణంగా ఒక కుటుంబం నివసిస్తే కనీసం 150 నుంచి 200 యూనిట్ల విద్యుత్ ఖర్చవుతుంది. అంతకంటే తక్కువ రీడింగ్ ఉండటంతో.. ఆ ఇళ్లలో లబ్ధిదారులు ఉండటం లేదని అధికారులు నిర్ధారించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. నాలుగు చక్రాల వాహనం (కారు లేదా ట్రాక్టర్) ఉన్న వారు ఏ రకమైన గృహ నిర్మాణ పథకానికైనా అనర్హులు. కానీ.. మహేశ్వరం నియోజకవర్గంలో నిర్వహించిన తనిఖీల్లో 165 మంది లబ్ధిదారులకు సొంతంగా కార్లు, ట్రాక్టర్లు ఉన్నట్లు గుర్తించారు. వీరి వివరాలను అధికారులు సేకరించడంతో.. లబ్ధిదారులు హౌసింగ్ బోర్డు కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు.

## తమ భూమిని ఆక్రమించిన వారి పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ జనవరి 19 నియోజకవర్గ ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలోని

కోదాడ పట్టణం లో ఎర్నేని యువసేన సేవా కార్యక్రమాలు అభినందనీయం అని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి,ఉత్తమ్ అన్నారు. సోమ వారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎర్నేని యువసేన ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సరం క్యాలండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. కోదాడ నియోజక వర్గం లో సీనియర్ కాంగ్రెస్ నాయకునిగా, మాజీ సర్పంచ్ గా, మాజీ మార్కెట్, కమిటీ చైర్మన్ గా మరియు యువత అభిమానం పొంది  యువత చే సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎర్నేని బాబు. అభినందనీయులన్నారు.యువ సేన కేలండర్ తో పాటు నూతన సంవత్సరం లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ఎర్నేని బాబు కుసుమ దంతులు మాజీ కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

## సర్పంచుల ఫోరం మండల నూతన కమిటీ ఎన్నిక నిర్వహణ



క్రైమ్ కౌంటర్ న్యూస్ పాలకవీడు జనవరి 19

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల సర్పంచ్ ల ఫోరం ఎన్నికను సోమవారం జానపహాడ్ దర్గా వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ నరసింహ రావు,మాజీ ఎంపిపి భూక్యా గోపాల్ నాయక్, మాజీ జడ్పీటిసిలు మాలోత్ మోతీలాల్ నాయక్ పిడమర్తి రాజు, మాజీ ఎంపీటీసీ ల ఫోరం మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్ లు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించి నూతన కమిటీ ఎన్నుకున్నారు.

అధ్యక్షులు : రమావత్ నీమా నాయక్,

ప్రధాన కార్యదర్శి: గుత్తికొండ భూపాల్ రెడ్డి


ఉపాధ్యక్షులు: మునగాల వరలక్ష్మి

సహాయ కార్యదర్శి: పెరుమల్ల సురేష్

కోశాధికారి: యాతం శ్రీనివాస్

లను హాజరైన 21 గ్రామాల సర్పంచ్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని  అభినందిస్తూ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు బుజ్జి మోతీలాల్ నాయక్,భూక్యా చరణ్ సింగ్, కవిత కిరణ్, సుశీల ఏసు, లక్ష్మీ సైదా, పల్లి సుజాత, గణపతి రెడ్డి, వెంకటేశ్వర్లు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లాలో విషాదకర ఘటన..




మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యంతో కుంగిపోయిన తండ్రి కన్నకొడుకును గొంతు కోసి హత్య చేసి, ఆపై ఆత్మహత్య చేసుకున్నాడు. మానసిక వికలాంగుడైన కొడుకును పోషించలేక, తన పరిస్థితి భారమైందన్న ఆవేదనతో ఈ దారుణ నిర్ణయం తీసుకున్నాడు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని రాంపూర్ గ్రామంలో అత్యంత విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం వెరసి ఒక నిండు కుటుంబాన్ని చిదిమేశాయి. మానసిక వికలాంగుడైన కొడుకును సాకలేక, తన పరిస్థితి భారమైందన్న ఆవేదనతో ఒక తండ్రి తీసుకున్న కఠిన నిర్ణయం ఇద్దరి ప్రాణాలను బలితీసుకుంది. వివరాల్లోకి వెళితే.. రాంపూర్ గ్రామానికి చెందిన పాలగాని భూమయ్య (40) వృత్తిరీత్యా ట్రాక్టర్ డ్రైవర్. భార్య స్వరూప, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు కార్తీక్ సంతానం. కుమారుడు కార్తీక్ పుట్టుకతోనే మానసిక వికలాంగుడు కావడంతో ఆ బిడ్డ ఆలనాపాలనా చూడటమే ఆ తల్లిదండ్రులకు పెద్ద సవాలుగా మారింది. ఒకవైపు కొడుకు పరిస్థితి, మరోవైపు నిత్యం వెంటాడే పేదరికం ఆ కుటుంబాన్ని కుంగదీశాయి. కొద్ది నెలల క్రితం వరకు ట్రాక్టర్ డ్రైవర్గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించిన భూమయ్య.. అనూహ్యంగా కాలేయ వ్యాధి బారిన పడ్డాడు. అనారోగ్యం కారణంగా పనికి వెళ్లలేక ఇంటికే పరిమితమయ్యాడు. సంపాదన ఆగిపోవడంతో ఇల్లు గడవడం కష్టమైంది. అప్పులు పెరిగిపోవడం, భార్య స్వరూప కూలి పనికి వెళ్తే తప్ప పూట గడవని పరిస్థితి నెలకొంది.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు



మాజీ ఎమ్మెల్యే దొడ్డ నరసయ్య 27 వర్ధంతి కి  ఘన నివాళులు

క్రైమ్ కౌంటర్ న్యూస్  జనవరి 19  లిచిలుకూరు మండల ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్

సూర్యాపేట జిల్లా ,చిలుకూరు మండలం ,చిలుకూరు గ్రామానికి చెందిన దొడ్డ నరసయ్య

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ దొడ్డ నరసయ్య గారి 27వ వర్ధంతిని చిలుకూరు మండల కేంద్రంలోని డివన్ భవన్ సిపిఐ కార్యాలయంలో సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా దొడ్డ నరసయ్య గారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు.

**నాడు నిజామ్ నవాబుకు వ్యతిరేకంగా**

అనంతరం  నాయకులు మాట్లాడుతూ నాడు నిజాం నవాబుకు వ్యతిరేకంగా  భూమికోసం, భుక్తి కోసం ,వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డ నరసయ్య దలకమాండర్  గా బాధ్యతలు నిర్వహించారని 1941 లో రావినారాయన రెడ్డి  అధ్యక్షత న చిలుకూర్ లో జరిగిన ఆంధ్ర మహాసభ కార్యక్రమములో వాలంటీర్ గ పనిచేసిన దొడ్డ నరసయ్య  సామ్యవాద సిద్ధాంతానికి ప్రభావితుడై 1942 సవత్సరములో పార్టీ సబ్యత్వం  పొంది  నిజాం వ్యతిరేక ఉద్యమం,తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని భూస్వాముల గుండాలు కౌలు పేరుతో చేస్తున్న దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన మహా ఉద్యమకారుడు  దొడ్డ నరసయ్య అని కొనియాడారు.

**చట్ట సబల్లో ప్రాదినిత్యం**

ఈ మహా ఉద్యమములో పాల్గొని జైల్ జీవితాన్ని గడిపిన సందర్భాలు అనేకం.

1957 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో హుజుర్నగర్ ఎమ్మెల్యే  గా చిలుకూరు గ్రామం  నుండి చట్ట సభల్లో ఎమ్మెల్యే  గా ప్రాతినిధ్యం వహించి  చరిత్ర సృష్టించిన వ్యక్తి  దొడ్డ నరసయ్య...

ఎమ్మెల్యే  గా తనకు వచ్చిన జీతాన్ని పార్టీ కి ఇచ్చి పార్టీ ఇచ్చిన 250 రూపాయల ను తీసుకుని పార్టీ మీద ఉన్న గౌరవాన్ని మరింత పెంచిన మహా నాయకుడు.




గ్రంధాలయం స్థాపన మరువలేనిది

మన గ్రామ అభివృద్ధిలో కూడా తన పాత్రను విస్మరించలేనిది .

చిలుకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి బాపూజీ గ్రంథాలయం అభివృద్ధిలో వారు ప్రముఖ పాత్ర పోషించారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే చిలుకూరు బాపూజీ గ్రంథాలయ  రజతోత్సవాలకు వివిధ రంగాలలో ప్రముఖులైన వ్యక్తులను పిలిపించి ఉమ్మడి రాష్ట్రంలో చిలుకూరు  గ్రంధాలయానికి పేరు ప్రఖ్యాతలు రావడానికి విశేషమైన కృషి చేశారని అన్నారు.

నేడు పాలకవర్గాలు ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై  నేటి కమ్యూనిస్టు యువతరం దొడ్డ నర్సయ్య   స్పూర్తితో సమరశీల పోరాటాల నిర్వహించి పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అదే మనం వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మండవ  వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి షేక్ సాహెబ్ అలీ, దొడ్డ రమేష్, చిలువేరు ఆంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, పిల్లుట్ల కనకయ్య, కస్తూరి సైదులు, కట్టెకోల నాగేశ్వర్ రావు, వడ్డేపల్లి కోటేష్, పోలేబోయిన గంగాధర్, కస్తూరి సత్యం, దొడ్డ నాగేశ్వర్రావు, కొడారు శ్రీను, పిల్లుట్ల కృష్ణయ్య, కట్టెకోల చంద్రయ్య, అనంతుల రాము,కడారు మధు, మల్లెపంగు సూరిబాబు, జాన్ పాషా, కొండలు, దొంతగాని వీరస్వామి, సైదులు,ముత్యాలు మరియు పార్టీ కార్యకర్తలు

పాల్గొన్నారు.

## ఎర్నేని యువసేన సేవా కార్యక్రమాలు అభినందనీయం



- ఎర్నేని యువసేన సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలి
- ఎర్నేని బాబు కు మద్దత్తు గా యువసేన క్యాలెండర్ రూపొందించడం అభినందనీయం
- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ జనవరి 19 నియోజకవర్గ ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలోని

కోదాడ పట్టణం లో ఎర్నేని యువసేన సేవా కార్యక్రమాలు అభినందనీయం అని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి,ఉత్తమ్ అన్నారు. సోమ వారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎర్నేని యువసేన ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సరం క్యాలండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. కోదాడ నియోజక వర్గం లో సీనియర్ కాంగ్రెస్ నాయకునిగా, మాజీ సర్పంచ్ గా, మాజీ మార్కెట్, కమిటీ చైర్మన్ గా మరియు యువత అభిమానం పొంది  యువత చే సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎర్నేని బాబు. అభినందనీయులన్నారు.యువ సేన కేలండర్ తో పాటు నూతన సంవత్సరం లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ఎర్నేని బాబు కుసుమ దంతులు మాజీ కౌన్సిలర్ లు పాల్గొన్నారు.



## బంగ్లాదేశ్‌కు ఐసీసీ ఫైనల్ వార్నింగ్..

- భారత్‌లో టీ20 వరల్డ్‌కప్ ఆడబోమంటున్న బంగ్లాదేశ్
- జనవరి 21న తుది నిర్ణయం చెప్పాలంటూ ఐసీసీ డెడ్‌లైన్
- బంగ్లాదేశ్ ఆడకపోతే స్కాట్లాండ్ జట్టుకు అవకాశం

ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో బంగ్లాదేశ్ భాగస్వామ్యంపై తుది నిర్ణయం జనవరి 21న వెలువడనుంది. భారత్‌లో మ్యాచ్‌లు ఆడటంపై భద్రతా కారణాలు చూపుతున్న బంగ్లాదేశ్, షెడ్యూల్‌లో మార్పులు చేయాలని కోరుతోంది. ఐసీసీ మాత్రం అందుకు అంగీకరించలేదు. బంగ్లాదేశ్ రాకపోతే స్కాట్లాండ్ వంటి ప్రత్యామ్నాయ జట్టుకు అవకాశం దక్కనుంది. ఇప్పటికే బంగ్లాదేశ్‌తో ఐసీసీ ఎన్నో సార్లు చర్చలు జరిపింది. దాంతో తుది నిర్ణయం జనవరి 21 వ తేదీన వెలువడనుంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో బంగ్లాదేశ్ పాల్గొనడంపై నెలకొన్న వివాదానికి త్వరలోనే తుది నిర్ణయం వెలువడే అవకాశముంది. ఈ అంశంపై జనవరి 21న తుది కాల్ తీసుకుంటామని ఐసీసీ బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ)కు స్పష్టంగా తెలియజేసినట్లు ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్ఫో నివేదిక వెల్లడించింది. ఢాకాలో జరిగిన సమావేశంలో ఈ డెడ్‌లైన్‌ను ఐసీసీ అధికారికంగా బీసీబీ ముందుంచినట్లు సమాచారం. ఇదే వారం లోపల రెండు సార్లు ఐసీసీ ఉ బీసీబీ మధ్య చర్చలు జరగగా, బంగ్లాదేశ్ మాత్రం తమ టీమ్ టీ20 వరల్డ్ కప్ ఆడుతుందనే చెప్పింది. అయితే భారత్‌కు వెళ్లి మ్యాచ్‌లు ఆడటం మాత్రం సాధ్యం కాదని, ఆటగాళ్ల భద్రతపై ఆందోళనలు ఉన్నాయని మరోసారి స్పష్టం చేసింది. కోల్‌కతా నైట్ రైడర్స్ ఐపీఎల్ 2026 స్క్వాడ్ నుంచి ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను విడుదల చేయాలన్న బీసీసీఐ నిర్ణయం తర్వాత ఈ వివాదం మరింత ముదిరింది. ఈ నేపథ్యంలోనే బంగ్లాదేశ్ తమ గ్రూప్ మ్యాచ్‌లను భారత్ వెలుపల నిర్వహించాలని డిమాండ్ చేస్తోంది. అయితే ఐసీసీ మాత్రం షెడ్యూల్‌లో ఎలాంటి మార్పులు చేయబోమని కఠినంగా చెబుతోంది. ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం బంగ్లాదేశ్ గ్రూప్ సీలో ఉంది. ఫిబ్రవరి 7న కోల్‌కతాలో వెస్టిండీస్‌తో తొలి మ్యాచ్ ఆడాల్సి ఉంది. గ్రూప్ దశలోని మిగతా రెండు మ్యాచ్‌లు కూడా ఈడెన్ గార్డెన్స్‌లోనే జరగనుండగా, చివరి మ్యాచ్ ముంబై వాంఖడే స్టేడియంలో జరగాల్సి ఉంది.ఇటీవల చర్చల్లో బంగ్లాదేశ్ ఉ ఐర్లాండ్ గ్రూప్ మార్పు ప్రతిపాదనను కూడా బీసీబీ ముందుకు తీసుకెళ్లింది. దీని ద్వారా బంగ్లాదేశ్ మ్యాచ్‌లు శ్రీలంకలో జరిగే అవకాశం ఉండేది. అయితే ఈ ప్రతిపాదనను ఐసీసీ పూర్తిగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. అంతేకాదు, భారత్‌లో బంగ్లాదేశ్ జట్టుకు ఎలాంటి భద్రతా ముప్పు లేదని కూడా ఐసీసీ హామీ ఇచ్చింది.మొత్తం మీద ఇప్పుడు ఫైనల్ నిర్ణయం తీసుకోవాల్సింది బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డే. జనవరి 21లోగా భారత్‌కు రావడానికి ఒప్పుకోకపోతే, ఐసీసీ ప్రత్యామ్నాయ జట్టును ఎంపిక చేసే అవకాశం ఉంది. ప్రస్తుత ర్యాంకింగ్స్ ప్రకారం స్కాట్లాండ్ ఆ అవకాశం దక్కించుకునే జట్టుగా భావిస్తున్నారు. బంగ్లాదేశ్ జట్టు భారత్‌కు వస్తే ఐసీసీ ఇప్పటికే అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయగలమన్న నమ్మకంతో ఉంది. అయితే బంగ్లాదేశ్ తుది నిర్ణయం ఏంటన్నదే ఇప్పుడు టీ20 వరల్డ్ కప్ ముందు కీలకంగా మారింది.

## నా కల నిజమైంది.. అరంగేట్రంలోనే అదరగొట్టిన సయాలీ



సయాలీ సత్ఘరే.. డబ్ల్యూపీఎల్ 2026లో రాయల్స్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు తరఫున అరంగేట్రం చేసింది. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో కీలకమైన మూడు వికెట్లను తీసి డెబ్యూలోనే అదరగొట్టింది. ఆర్సీబీకి ఆడాలన్న తన కోరిక నిజమైందంటూ ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేసిందిమహిళల ప్రీమియర్ లీగ్ 2026లో భాగంగా శనివారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు-ఢిల్లీ క్యాపిటల్స్ తలపడ్డాయి. ఇందులో ఆర్సీబీ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచుతో అరంగేట్రం చేసిన ఆల్‌రౌండర్ సయాలీ సత్ఘరే.. ఏకంగా 3 వికెట్లు పడగొట్టి తన కలను నిజం చేసుకుంది. రెండో ఓవర్లో బౌలింగ్‌కు వచ్చిన సయాలీ.. మూడో బంతికే ఢిల్లీ కెప్టెన్ జెమీమా రోడ్రిగ్స్‌ను ఔట్ చేసింది. ఆ తదుపరి బంతికే స్టార్ ఆల్‌రౌండర్ మారిజాన్ కాప్‌ను క్లీన్ బౌల్డ్ చేసి సంచలనం సృష్టించింది. చివరికి 3/27 గణాంకాలతో తన డెబ్యూను మరపురాని జ్ఞాపకంగా మలుచుకుంది. 'ఇంకా నాకే నమ్మకం కలగడం లేదు. కానీ ఇది కచ్చితంగా నా డ్రీమ్ డెబ్యూ. ఐపీఎల్ ప్రారంభమైనప్పటి నుంచే నేను ఆర్సీబీ అభిమానిని. డబ్ల్యూపీఎల్ మొదలైనప్పటి నుంచి ఏదో ఒకరోజు ఆర్సీబీకి ఆడాలని కలలు కంటూ వస్తున్నాను. ఈ రోజు ఆ కల నిజమైంది. జట్టులోని ప్రతి ఒక్కరూ నాకు సపోర్ట్ చేశారు. యంగ్ టీమ్ కావడంతో అందరూ బాగా కలిసిపోయారు. ఒక్కొక్కరి విజయాన్ని అందరూ ఆనందంగా పంచుకుంటున్నారు' అని సయాలీ ఆనందం వ్యక్తం చేసింది. డబ్ల్యూపీఎల్ 2026 మెగా వేలంలో సయాలీ తొలుత అన్‌సోల్డ్‌గా మిగిలిపోయింది. అయితే.. వ్యక్తిగత కారణాలతో టోర్నీ నుంచి తప్పుకున్న స్టార్ ఆల్‌రౌండర్ ఎలీస్ పెర్రీ స్థానంలో ఆర్సీబీ ఆమెకు అవకాశం ఇచ్చింది. ఆ అవకాశాన్ని సయాలీ పూర్తిగా సద్వినియోగం చేసుకుంది. దేశవాళీ క్రికెట్‌లో ముంబై తరఫున 2024 లిస్ట్-ఏ వన్డే టోర్నీలో ఏడు మ్యాచ్‌ల్లో 260 పరుగులు, సగటు 52తో రాణించింది. ఇందులో 77 బంతుల్లో ఓ సెంచరీ కూడా చేసింది..

## ఆస్ట్రేలియన్ ఓపెన్ 2026 : టాప్‌సీడ్ల శుభారంభం

అల్కారజ్, సబలెంక ముందంజ

తొలి రౌండ్‌లోనే వీనస్ అవుట్

మెల్‌బోర్న్: టాప్‌సీడ్లు కార్లోస్ అల్కారజ్, అర్యాన సబలెంక ఈ ఏడాది తొలి గ్రాండ్‌స్లామ్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో శుభారంభం చేశారు. అయితే 45 ఏళ్ల వయస్సులో గ్రాండ్‌స్లామ్‌లో పాల్గొంటున్న క్రీడాకారిణిగా రికార్డు సృష్టించిన వీనస్ విలియమ్స్ తొలి రౌండ్‌ను దాటలేకపోయింది. 11వ సీడ్ అలెగ్జాండ్రోవాకు కూడా షాక్ తగిలింది. నిరుటి రన్నరప్, ప్రపంచ నెంబర్ వన్ సబలెంక 6-4, 6-1తో ఫ్రాన్స్‌కు చెందిన తియంత్సోవ సారాను ఓడించింది. పురుషుల సింగిల్స్ మొదటి రౌండ్‌లో వరల్డ్ నెంబర్‌వన్ అల్కారజ్ 6-3, 7-6 (2), 6-2తో ఆడమ్ వాల్టన్‌పై, గతేడాది రన్నరప్ జ్వెరెవ్ 6-7 (7), 6-1, 6-4, 6-2తో గాబ్రియెల్ డియాలోపై గెలుపొందాడు. మహిళల తొలి రౌండ్‌లో సోన్మెజ్ (టర్కీ) 7-5, 4-6, 6-4తో 11వ సీడ్ ఎకటరీనా అలెగ్జాండ్రోవా (రష్యా)ను కంగుతినిపించింది. ఏడు గ్రాండ్‌స్లామ్‌ల విజేత వీనస్ విలియమ్స్ (అమెరికా)ను 6-7 (7), 6-3, 6-4తో 24 ఏళ్ల డానిలోవిచ్ (సెర్బియా) కంగుతినిపించింది. ఏడో సీడ్ పోలిని 6-1, 6-2తో సస్నోవిచ్‌పై, స్విటోలినా 6-4, 6-1తో బుక్సాపై, రదుకాను 6-4, 6-1తో సవన్‌కేయెబ్‌పై నెగ్గారు.



## ఆఖరి వరకూ పోరాడిన విరాట్ కోహ్లి, అయినా ఓడిన భారత్..

ఇండోర్ వన్డేలో భారత్ 296కి ఆలౌట్

41 పరుగుల తేడాతో గెలిచిన న్యూజిలాండ్


సెంచరీతో ఒంటరి పోరాటం చేసిన విరాట్ కోహ్లి



న్యూజిలాండ్ మధ్య జరిగిన వన్డే సిరీస్‌లో టీమిండియా ఓటమిపాలైంది. ఇండోర్‌లో జరిగిన చివరి మ్యాచ్‌లో భారీ లక్ష్యాన్ని ఛేదించడంలో భారత్ విఫలమైంది. కోహ్లి సెంచరీతో ఒంటరి పోరాటం చేసినా, మిగతా బ్యాటర్లు రాణించలేకపోయారు. దాంతో న్యూజిలాండ్ 41 పరుగుల తేడాతో గెలిచి సిరీస్‌ను 1 - 2 తేడాతో కైవసం చేసుకుంది. డారెల్ మిచెల్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు గెలుచుకున్నాడు. భారత్ - న్యూజిలాండ్ మధ్య జరిగిన వన్డే సిరీస్‌లో టీమిండియా ఓటమిపాలయింది. ఇండోర్ వేదికగా జరిగిన డిసైడర్ మ్యాచ్‌లో టాప్ ఆర్డర్ విఫలమవ్వడంతో 338 భారీ టార్గెట్ ఛేజ్ చేయలేక ఓడిపోయింది. విరాట్ కోహ్లి ఒక్కడే సెంచరీతో ఒంటరి పోరాటం చేయగా.. నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా హాఫ్ సెంచరీలతో రాణించారు. హర్షిత్ అవుటవ్వడంతో మ్యాచ్ ఒక్కసారిగా మారిపోయి విజయం న్యూజిలాండ్ వైపు తిరిగింది. చేసిన విరాట్ కోహ్లి ఇండోర్ వేదికగా జరిగిన మూడో వన్డేలో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ జట్టు ఆరంభంలోనే వికెట్లు కోల్పోయినా డారెల్ మిచెల్, గ్లెన్ ఫిలిప్స్ సెంచరీలు చేయడం ఆఖర్లో కెప్టెన్ మైకేల్ బ్రేస్‌వెల్ బౌండరీలు బాదడంతో నిర్ణీత 50 ఓవర్లలో 337/8 పరుగులు చేసింది. భారీ టార్గెట్ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ ఆరంభంలోనే రోహిత్ శర్మ వికెట్ కోల్పోయింది. న్యూజిలాండ్‌పై తొలి రెండు మ్యాచ్‌లలో విఫలమైన రోహిత్, మూడో వన్డేలో కూడా 11 పరుగులు మాత్రమే చేసి అవుటయ్యాడు. కెప్టెన్ గిల్ కూడా 23 పరుగులే చేయడం, శ్రేయస్ అయ్యర్ 3, కేఎల్ రాహుల్ 1 పరుగుకే అవుటవ్వడంతో టీమిండియా 71 పరుగులకే నాలుగు కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ సమయంలోనే నితీష్ కుమార్ రెడ్డి - విరాట్ కోహ్లి కలిసి అద్భుత భాగస్వామ్యం నెలకొల్పారు. హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న నితీష్ హిట్టింగ్‌కి ప్రయత్నించి వికెట్ పోగొట్టుకున్నాడు. ఈ ఇద్దరూ కలిసి ఐదో వికెట్‌కు 88 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. జడేజా కేవలం 12 పరుగులే చేసి అవుటవ్వగా హర్షిత్ రాణా మాత్రం మ్యాచ్ మీద ఆశలు రేకెత్తించాడు. కోహ్లి - హర్షిత్ కలిసి ఏడో వికెట్‌కు 69 బంతుల్లోనే 99 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.ఆ సమయంలోనే నితీష్ కుమార్ రెడ్డి - విరాట్ కోహ్లి కలిసి అద్భుత భాగస్వామ్యం నెలకొల్పారు. హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న నితీష్ హిట్టింగ్‌కి ప్రయత్నించి వికెట్ పోగొట్టుకున్నాడు. ఈ ఇద్దరూ కలిసి ఐదో వికెట్‌కు 88 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. జడేజా కేవలం 12 పరుగులే చేసి అవుటవ్వగా హర్షిత్ రాణా మాత్రం మ్యాచ్ మీద ఆశలు రేకెత్తించాడు. కోహ్లి - హర్షిత్ కలిసి ఏడో వికెట్‌కు 69 బంతుల్లోనే 99 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.ఆ సమయంలోనే నితీష్ కుమార్ రెడ్డి - విరాట్ కోహ్లి కలిసి అద్భుత భాగస్వామ్యం నెలకొల్పారు. హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న నితీష్ హిట్టింగ్‌కి ప్రయత్నించి వికెట్ పోగొట్టుకున్నాడు. ఈ ఇద్దరూ కలిసి ఐదో వికెట్‌కు 88 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. జడేజా కేవలం 12 పరుగులే చేసి అవుటవ్వగా హర్షిత్ రాణా మాత్రం మ్యాచ్ మీద ఆశలు రేకెత్తించాడు. కోహ్లి - హర్షిత్ కలిసి ఏడో వికెట్‌కు 69 బంతుల్లోనే 99 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.43 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 52 పరుగులు చేసిన హర్షిత్ అవుటవ్వడంతో మ్యాచ్ ఒక్కసారిగా మలుపు తిరిగింది. ఆ వెంటనే సిరాజ్ కూడా ఫస్ట్ బాల్‌కి వికెట్ కోల్పోయాడు. అప్పటికే మ్యాచ్ చేజారిపోయినప్పటికీ విరాట్ కోహ్లి మాత్రం వరుస బౌండరీలతో పోరాడి సిక్సర్‌కి ప్రయత్నించి వికెట్ కోల్పోయాడు. కోహ్లి 108 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్సర్లతో 124 పరుగులు చేసి అవుటయ్యాడు. ఆ వెంటనే భారత్ 296 పరుగులకు ఆలౌట్ అయింది. దాంతో న్యూజిలాండ్ 41 పరుగుల తేడాతో విజయం సాధించి 1 - 2తేడాతో సిరీస్‌ను సొంతం చేసుకుంది. బ్యాక్ టు బ్యాక్ సెంచరీలు చేసిన డారెల్ మిచెల్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌తో పాటు, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు దక్కాయి.

## రికార్డు సృష్టించిన స్మృతి మంధాన...

మహిళల ప్రీమియర్ లీగ్ 2026లో భాగంగా శనివారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు-ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు తలపడ్డాయి. ఇందులో ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంధాన ఓ అరుదైన ఘనత సాధించింది. డబ్ల్యూపీఎల్ చరిత్రలోనే రెండో అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన ప్లేయర్‌గా రికార్డులోకెక్కింది. మహిళల ప్రీమియర్ లీగ్ 2026లో భాగంగా శనివారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు-ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచులో ఆర్సీబీ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. స్మృతి మంధాన(96) కెప్టెన్ నాక్ ఆడింది. 61 బంతులు ఎదుర్కొని 96 పరుగులు చేసిన స్మృతి.. తృటిలో సెంచరీ మిస్ చేసుకుంది. అయినప్పటికీ మంధాన ఓ అరుదైన ఘనత సాధించింది. అద్భుత ఇన్నింగ్స్ ఆడి ఎలైట్ జాబితాలో చోటు దక్కించుకుంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ 166 పరుగులకు ఆలౌటైంది. 167 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్సీబీ 2 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఈ నేపథ్యంలో స్మృతి తన నాక్‌తో డబ్ల్యూపీఎల్ చరిత్రలోనే రెండో అత్యధిక వ్యక్తిగత స్కోరు నమోదు చేసిన బ్యాటర్ల జాబితాలో చేరింది. అయితే డబ్ల్యూపీఎల్‌లో ఓ భారత బ్యాటర్ అత్యధిక వ్యక్తిగత స్కోరు కూడా ఇదే కావడం విశేషం. ఈ టోర్నీలో ఆర్సీబీ జట్టు అద్భుత ప్రదర్శనలు చేస్తూ తిరుగులేని జట్టుగా నిలిచింది. ఆడిన నాలుగింట్లో అన్నీ మ్యాచులు గెలిచి స్కోరు బోర్డులో అగ్రస్థానంలో ఉంది. ఢిల్లీపై చేసిన ప్రదర్శనకు ఆమెకు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు దక్కింది.




## ఇండియా ఓపెన్ బ్యాడ్మింటన్ : విజేతలు యంగ్, లిన్




ప్రపంచ నెంబర్‌వన్ అన్ సే యంగ్ అంతర్జాతీయ బ్యాడ్మింటన్‌లో తన ఆధిపత్యాన్ని మరోసారి చాటుకుంది. ఈ దక్షిణ కొరియా సంచలనం ఇండియా ఓపెన్ మహిళల సింగిల్స్... న్యూఢిల్లీ: ప్రపంచ నెంబర్‌వన్ అన్ సే యంగ్ అంతర్జాతీయ బ్యాడ్మింటన్‌లో తన ఆధిపత్యాన్ని మరోసారి చాటుకుంది. ఈ దక్షిణ కొరియా సంచలనం ఇండియా ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను నిలబెట్టుకుంది. ఆదివారం జరిగిన ఫైనల్లో టాప్‌సీడ్, డిఫెండింగ్ చాంప్ అన్ సే యంగ్ 21-13, 21-11తో చైనాకు చెందిన ప్రపంచ నెంబర్ టూ షట్లర్ వాంగ్ జియిని ఓడించి సీజన్‌లో వరుసగా రెండో ట్రోఫీని దక్కించుకుంది. గతవారం మలేసియా ఓపెన్‌లోనూ యంగ్ విజేతగా నిలిచింది. ఇండియా ఓపెన్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను లిన్ చున్ యి (చైనీస్ తైపీ) సాధించాడు. తుదిపోరులో లిన్ 21-10, 21-18తో జొనాథన్ క్రిస్టీ (ఇండోనేసియా)పై గెలిచాడు.




# 'కొరియన్ కనకరాజు' వచ్చేసినాడమ్మీ...



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా, మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రానికి కొరియన్ కనకరాజు అనే టైటిల్ ఖరారైంది. వరుణ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన గ్లింప్స్‌లో ఆయన కొరియన్ భాషలో "నేను తిరిగొచ్చేశా" అంటూ చెప్పిన డైలాగ్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించింది. రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ కామెడీ హారర్ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. యువి క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ సినిమా వేసవిలో విడుదల కానుంది. వరుస ఫ్లాపుల తర్వాత వరుణ్ తేజ్‌కు ఇది కీలక కంబ్యాక్ మూవీగా మారనుందని మెగా ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. మెగా ఫ్యామిలీకి చెందిన హీరోల్లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న వరుణ్ తేజ్ తాజాగా మరో విభిన్నమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. దర్శకుడు మేర్లపాక గాంధీ దర్శకత్వంలో ఆయన నటిస్తున్న తాజా సినిమాపై ఇప్పటికే మంచి ఆసక్తి నెలకొంది. వరుణ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన కీలక అప్‌డేట్‌ను మేకర్స్ విడుదల చేయగా, టైటిల్‌తో పాటు గ్లింప్స్ సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఈ చిత్రానికి ' కొరియన్ కనకరాజు ' అనే ఆసక్తికరమైన పేరును ఖరారు చేసినట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమాలో వరుణ్ తేజ్ 'కనకరాజు' అనే పాత్రలో కనిపించనున్నారు. తాజాగా విడుదలైన గ్లింప్స్‌లో ఆయన కొరియన్ భాషలో "నేను తిరిగొచ్చేశా" అంటూ డైలాగ్ చెప్పడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఒక్క డైలాగ్‌తోనే సినిమా కథ ఏమై ఉండొచ్చనే దానిపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. గ్లింప్స్‌లో చూపిన విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ చూస్తే ఈ సినిమా సాధారణ కమర్షియల్ ఫార్మాట్‌కు భిన్నంగా ఉండబోతుందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అలాగే 'ఓజీ'లో పవన్ కళ్యాణ్ స్టైల్‌లో వరుణ్ కూడా కత్తి పట్టుకుని నరుకుతుండటం ఆసక్తి రేపుతోంది. మేకర్స్ ఈ సినిమాను వేసవిలో విడుదల చేయనున్నట్లు ప్రకటించడంతో, థియేటర్లలో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల వరుస ఫ్లాపులతో కెరీర్ పరంగా కాస్త ఒడిదుడుకులు ఎదుర్కొన్న వరుణ్ తేజ్‌కు ఈ సినిమా చాలా కీలకంగా మారింది. హ్యాట్రిక్ డిజాస్టర్ల తర్వాత తన ఇమేజ్, మార్కెట్ రెండూ రిస్క్‌లో పడ్డాయన్న అభిప్రాయం ఇండస్ట్రీలో ఉంది. ఈ నేపథ్యంలో 'కొరియన్ కనకరాజు' ఆయనకు కంబ్యాక్ మూవీ అవుతుందా అనే ఆసక్తి మెగా ఫ్యాన్స్‌లో కనిపిస్తోంది. గద్దలకొండ గణేష్ తర్వాత మాస్ ఎలిమెంట్స్‌కు దూరంగా ఉన్న వరుణ్ తేజ్ ఈ సినిమాతో మళ్లీ కమర్షియల్ రూట్‌లోకి వచ్చాడన్న టాక్ కూడా వినిపిస్తోంది. కథ విషయానికి వస్తే, గ్లింప్స్‌లో పూర్తి వివరాలు వెల్లడించకపోయినా, ఓ ఆసక్తికర క్లూను మాత్రం ఇచ్చారు. కొరియా దేశంలో చిక్కుకున్న 'సత్య'ని అక్కడి పోలీసులు టార్చర్ చేస్తూ కనకరాజు ఎక్కడున్నాడో చెప్పమని అడుగుతారు. ఈ క్రమంలోనే ఊహించని విధంగా కత్తి పట్టుకుని కనకరాజు ఎంట్రీ ఇచ్చి భయానక పరిస్థితులను సృష్టిస్తాడు. అతడి చూపు, హావభావాలు చూస్తే నిజంగానే దెయ్యంలా అనిపించేలా చూపించారు. అయితే చివరికి అతను ఒరిజినల్ కాదని సత్య గుర్తించడం, దాని వెనుక ఉన్న అసలు కథ ఏమిటన్నది ట్రైలర్ వస్తే కానీ తెలియదని యూనిట్ సంకేతాలిస్తోంది. ఈ సినిమాను యువీ క్రియేషన్స్ నిర్మిస్తుండగా 'మిరాయ్' ఫేమ్ రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. సంగీత దర్శకుడు తమన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ గ్లింప్స్‌కు ప్రత్యేక బలం చేకూర్చింది. విజువల్స్ సింపుల్‌గా ఉన్నప్పటికీ, బీజీఎం మాత్రం భయపెట్టేలా సాగడం కామెడీ హారర్ జానర్‌కు సరైన సెటప్‌ను సూచిస్తోంది. ఇండియన్ దెయ్యాల కథలు బోర్ కొట్టిన నేపథ్యంలో, కొరియన్ నేపథ్యంతో కొత్త తరహా వినోదాన్ని అందించాలనే ప్రయత్నంగా 'కొరియన్ కనకరాజు' నిలవనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తానికి పూర్తి స్థాయి వినోదాత్మక అంశాలు, కామెడీ, కమర్షియల్ ఎలిమెంట్స్ మేళవింపుతో రూపొందుతున్న ఈ సినిమా వరుణ్ తేజ్ కెరీర్‌లో కీలక మలుపుగా మారుతుందా అనే ఉత్కంఠ అభిమానుల్లో పెరుగుతోంది. వేసవిలో విడుదల కానున్న ఈ చిత్రంతో మెగా ప్రిన్స్ మళ్లీ సక్సెస్ ట్రాక్ ఎక్కుతాడేమో చూడాలి.



# 'అనగనగా' మరో బ్లాక్ బస్టర్ మిస్సయిన శ్రీలీల..



టాలీవుడ్ హీరోయిన్ శ్రీలీల కెరీర్‌లో ప్రస్తుతం గడ్డు కాలం నడుస్తోంది. గతేడాది వరుస ఫ్లాపులు చవిచూసిన ఈ బ్యూటీ.. బోలెడన్ని ఆశలు పెట్టుకున్న 'పరాశక్తి' మూవీతో మరో పరాజయాన్ని అందుకుంది. మరోవైపు, ఆమె డేట్స్ సర్దుబాటు చేయలేక వదులుకున్న 'అనగనగ ఒక రాజు' సినిమా సంక్రాంతికి విడుదలై బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఒకప్పుడు శ్రీలీలను వెతుక్కుంటూ వచ్చిన అదృష్టం, ఇప్పుడు ఆమెకు దూరంగా జరుగుతోందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఆమె వదులుకున్న సినిమా మీనాక్షి చౌదరికి మంచి హిట్ అందించిందని అంటున్నారు. సినీ ఇండస్ట్రీలో అందం, అభినయంతో పాటుగా అదృష్టం కూడా కలిసి రావాలని అంటుంటారు. టాలీవుడ్ లో కెరీర్ ప్రారంభంలోనే అన్నీ కలిసొచ్చిన హీరోయిన్ శ్రీలీల . 'పెళ్లి సందడి' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ బ్యూటీ.. తక్కువ టైంలోనే క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది. ఓవైపు యంగ్ హీరోలతో నటిస్తూనే, మరోవైపు స్టార్ హీరోల పక్కన నటించే అవకాశాలు అందుకుంది. చేతి నిండా సినిమాలతో తీరిక లేకుండా గడిపింది. అయితే గత కొంతకాలంగా అమ్మడికి ఏదీ కలిసి రావడం లేదు. శ్రీలీల గతేడాది మూడు సినిమాలతో ప్రేక్షకులను పలకరించింది. నితిన్ తో కలిసి చేసిన 'రాబిన్ హుడ్', కిరీటి రెడ్డికి జోడీగా నటించిన 'జూనియర్', రవితేజ సరసన నటించిన 'మాస్ జాతర' సినిమాలు బాక్సాఫీస్ దగ్గర తీవ్ర నిరాశకు గురి చేశాయి. ఇటీవలే 'పరాశక్తి' చిత్రంతో శ్రీలీల తమిళ సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. శివకార్తికేయన్ కి జంటగా నటించింది. పొంగల్ స్పెషల్ గా థియేటర్లలో రిలీజైన ఈ సినిమాకి మిక్స్డ్ టాక్ వచ్చింది. బాక్సాఫీస్ దగ్గర ఆశించిన స్థాయిలో పెర్ఫార్మ్ చేయడం లేదని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. టాలీవుడ్ వరుస పరాజయాల తర్వాత, 'పరాశక్తి' సినిమాతో శ్రీలీల కోలీవుడ్ లో పాగా వేస్తుందని అభిమానులు ఆశించారు. ఈ సినిమాతో ఆమె కెరీర్ మలుపు తిరుగుతుందని ఆశించారు. తమిళ్ డెబ్యూ కావడంతో, ఎలాంటి ఫలితం వస్తుందో అని అందరూ ఆసక్తిగా ఎదురు చూశారు. కానీ తమిళంలో ఆమెకు తొలి ప్రయత్నంలో నిరాశే ఎదురైంది. అయితే 'పరాశక్తి' సినిమాతో పొంగల్ బరిలో ఫ్లాప్ అందుకున్న శ్రీలీల.. ఇదే సంక్రాంతికి మరో బ్లాక్ బస్టర్ మిస్సయింది. ఈ ఏడాది సంక్రాంతికి తెలుగులో ఐదు సినిమాలు రిలీజ్ అయ్యాయి. వాటిల్లో ' అనగనగ ఒక రాజు ' మూవీ ఒకటి. సితార బ్యానర్ లో నవీన్ పోలిశెట్టి, మీనాక్షి చౌదరీ జంటగా నటించిన ఈ చిత్రం.. బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించింది. 5 రోజుల్లోనే రూ.100 కోట్లకి పైగా గ్రాస్ రాబట్టినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. అయితే నిజానికి ఈ సినిమా శ్రీలీల చేయాల్సింది. మీనాక్షి చౌదరీ కంటే ముందు ఆమెనే హీరోయిన్ గా తీసుకున్నారు. కానీ ఈ ప్రాజెక్ట్ డిలే అవ్వడం,



ఇతర కమిట్మెంట్స్ తో బిజీగా ఉండటం వల్ల శ్రీలీల తప్పుకోవాల్సి వచ్చింది. దాంతో మీనాక్షిని ఎంపిక చేశారు. 'అనగనగ ఒక రాజు' సినిమాని వదులుకున్న శ్రీలీల.. ఆ తర్వాత అదే సితార ప్రొడక్షన్ లో రవితేజ హీరోగా రూపొందిన 'మాస్ జాతర' సినిమాలో హీరోయిన్ గా నటించింది. అయితే ఆ సినిమా డిజాస్టర్ గా మారింది. కానీ ఆమె వదులుకున్న నవీన్ పోలిశెట్టి మూవీ మాత్రం ఘన విజయం సాధించింది. దీంతో ఒకప్పుడు శ్రీలీలలకు అదృష్టం కలిసొచ్చింది కానీ.. ఇప్పుడు కలిసిరావడం లేదని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఏ సినిమా ఎవరికి రాసిపెట్టి ఉంటే వాళ్లకే దక్కుతుందని అంటారు. ఇప్పుడీ సినిమా మీనాక్షి చౌదరికి రాసిపెట్టి ఉంది. మరి శ్రీలీల కోసం అంతకంటే పెద్ద బ్లాక్ బస్టర్ రాసిపెట్టి ఉందేమో ఎవరికి తెలుసు..!

# సంక్రాంతి మెగా బ్లాక్‌బస్టర్‌గా 'మన శంకర వరప్రసాద్ గారు'!




సంక్రాంతి కానుకగా విడుదలైన మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ గారు థియేటర్లలో పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతోంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రానికి చిరంజీవిఉవెంకటేష్ కాంబినేషన్ ప్రధాన ఆకర్షణగా మారింది. ఫస్ట్ డే నుంచే భారీ వసూళ్లు సాధించిన ఈ సినిమా, తొలి వారంలో రూ.292 కోట్ల గ్రాస్‌ను నమోదు చేసి రికార్డులు క్రియేట్ చేసింది. నార్త్ అమెరికాలో వి2.8 మిలియన్‌కు పైగా వసూళ్లు రాబట్టి, చిరంజీవి కెరీర్‌లో ఓవర్సీస్‌లో అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రంగా నిలిచింది. సంక్రాంతి కానుకగా విడుదలైన మెగాస్టార్ చిరంజీవి తాజా చిత్రం ' మన శంకర వరప్రసాద్ గారు ' థియేటర్లలో పాజిటివ్ టాక్‌తో విజయవంతంగా దూసుకుపోతోంది. దర్శకుడు అనిల్ రావిపూడి మార్క్ ఫ్యామిలీ ఎమోషన్, వినోదం, సోషల్ మెసేజ్‌ల మేళవింపుతో తెరకెక్కిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా చిరంజీవి ఉ వెంకటేష్ కాంబినేషన్‌కు థియేటర్లలో అద్భుతమైన స్పందన లభిస్తోంది. చాలా రోజుల తర్వాత చిరంజీవిలో వింటేజ్ ఎనర్జీ కనిపిస్తోందని, వెంకటేష్ గెస్ట్ రోల్ సినిమాకు ప్రత్యేక బలంగా నిలిచిందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. ఫ్యామిలీ ఆడియెన్స్‌తో పాటు మాస్ ప్రేక్షకులను కూడా ఈ సినిమా సమానంగా ఆకట్టుకోవడం విశేషంగా మారింది. ప్రీమియర్స్ నుంచే హిట్ టాక్ తెచ్చుకున్న 'మన శంకర వరప్రసాద్ గారు' జనవరి 12న గ్రాండ్‌గా థియేటర్లలోకి వచ్చింది. విడుదలైన తొలి రోజే రూ.84 కోట్లతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ మెగా మూవీ రెండో రోజుకే వంద కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టింది. నాలుగు రోజుల్లో రూ.200 కోట్ల మార్క్‌ను దాటిన ఈ చిత్రం తొలి వారం ముగిసేనాటికి ప్రపంచవ్యాప్తంగా రూ.292 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు సాధించి ప్రాంతీయ సినిమాల చరిత్రలో కొత్త రికార్డులు సృష్టించింది. అంటూ మేకర్స్ అధికారికంగా ఈ వసూళ్లను ప్రకటించారు. ఫస్ట్ వీక్‌లోనే ఈ స్థాయి వసూళ్లు సాధించడం సినిమా బ్లాక్‌బస్టర్ స్టేటస్‌ను మరింత బలపరుస్తోంది. మొత్తంగా 8వ రోజు ఈ మూవీ అఫిషియల్‌గా రూ.300 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయంగా కనిపిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా ఈ సినిమా దుమ్మురేపుతోంది. తెలుగు రాష్ట్రాల్లో భారీ ఆక్యుపెన్సీలతో రన్ అవుతుండగా, ఓవర్‌సీస్‌లో ముఖ్యంగా నార్త్ అమెరికాలో అద్భుతమైన వసూళ్లు నమోదవుతున్నాయి. యూఎస్‌లో ఇప్పటికే 2.8 మిలియన్ డాలర్లను ఈ చిత్రం దాటినట్లు సమాచారం. దీంతో చిరంజీవి కెరీర్‌లో నార్త్ అమెరికాలో ఆల్‌టైమ్ అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా 'మన శంకర వరప్రసాద్ గారు' నిలిచింది. ఇప్పటివరకూ ఈ రికార్డు 'సైరా నరసింహారెడ్డి' పేరిట (వి2.7 మిలియన్లు) ఉండగా దాన్ని ఇప్పుడు ఈ సినిమా అధిగమించడం విశేషం. ఇదిలా ఉండగా, ఈ సినిమా విజయంతో పాటు ఇందులో నటించిన స్టార్స్ రెమ్యునరేషన్ వివరాలు కూడా సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, చిరంజీవి ఈ సినిమాకు సుమారు రూ.70 కోట్ల మేర పారితోషికం తీసుకున్నారనే ప్రచారం జరుగుతోంది. ఆయన మార్కెట్, ఓపెనింగ్స్, శాటిలైట్ ఉ డిజిటల్ విలువలను దృష్టిలో పెట్టుకుని నిర్మాతలు ఈ స్థాయి రెమ్యునరేషన్ ఇచ్చారని టాక్. దర్శకుడు అనిల్ రావిపూడి కూడా ఈ ప్రాజెక్ట్‌కు దాదాపు రూ.25 కోట్ల వరకు పారితోషికం అందుకున్నారని వినిపిస్తోంది. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ సినిమా, సంక్రాంతి బరిలో మెగాస్టార్ పవర్ ఏమిటో మరోసారి నిరూపిస్తూ బాక్సాఫీస్‌ను రఫ్ఫాడిస్తోంది. సంక్రాంతి కానుకగా విడుదలైన 'మన శంకర వరప్రసాద్ గారు' బాక్సాఫీస్ వద్ద అప్రతిహత విజయంతో దూసుకుపోతూ, కేవలం తొలి వారంలోనే రూ. 292 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. దర్శకుడు అనిల్ రావిపూడి తనదైన మార్క్ వినోదం, ఫ్యామిలీ ఎమోషన్స్‌తో వింటేజ్ చిరంజీవిని వెండితెరపై ఆవిష్కరించడం, దానికి తోడు వెంకటేష్ గెస్ట్ రోల్ తోడవ్వడంతో ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది; ముఖ్యంగా నార్త్ అమెరికాలో వి2.8 మిలియన్ల వసూళ్లతో 'సైరా' రికార్డును అధిగమించడమే కాకుండా, రూ. 70 కోట్ల పారితోషికం అందుకున్న మెగాస్టార్ తన మార్కెట్ స్టామినాను మరోసారి ప్రపంచానికి చాటిచెప్పారు. రెండవ వారంలోకి అడుగుపెడుతూనే రూ. 300 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయమైన ఈ చిత్రం, డిజిటల్ మరియు శాటిలైట్ హక్కుల రూపంలో కూడా భారీ లాభాలను ఆర్జిస్తూ నిర్మాతలకు కనకవర్షం కురిపిస్తోంది.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com